


# T-SAT టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

జూన్ 2026

Vol. VIII, Issue 30


## T-SAT THIS WEEK






















టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK

**TSAT.TV**
**JUNE 2026**
Vol. VIII, Issue 30
**http:softnet.telangana.gov.in**



## ఇ-మ్యాగజైన్



మనిషికి ఊపిరినందించే రక్తం మానవాళికి చాలా అమూల్యమైనది. శస్త్రచికిత్సలు, ప్రమాదాలకు లోనయ్యేవారికి అమృతంతో సమానం. అందుకేనేమో జీవితం, మరణాల మధ్య వారధిలా పనిచేసే రక్తాన్ని దానం చేయడం మానవత్వపు ఘనమైన చర్యగా అభివర్ణిస్తారు. మీరు దానం చేసే రక్తం ఎవరికైనా జీవించడానికి మరో అవకాశం ఇస్తుంది. అది ఆ వ్యక్తి దగ్గరి బంధువు, స్నేహితుడు, ప్రియమైన వ్యక్తి లేదా ఇంకెవరైనా కావచ్చు. ఆపత్కాలంలో అత్యవసరమైన రక్తదానంతో ఒక నిండు ప్రాణాన్ని కాపాడవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం "రక్తం ఎవరైనా మరొక వ్యక్తికి ఇవ్వగల అత్యంత విలువైన జీవితకాలపు బహుమతి". అందుకే అత్యంత విలువైన దానాల్లో రక్తదానం ఒకటని అంటారు. డబ్బు మనిషిని బ్రతికించలేకపోయినా రక్తం మాత్రం ఓ జీవితకాలాన్ని అందించగలదు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ రక్తదాన దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం జూన్ 14న నిర్వహిస్తుంది. ఈ యేడు "మానవత్వపు చర్యతో ఒక చుక్క రక్తదానం చేయండి, ప్రాణాలను కాపాడండి" అనే నినాదంతో జరుపుతున్నారు. సంఘీభావం, కరుణ, సామూహిక బాధ్యతకు నిదర్శనమని ఇది మనకు గుర్తు చేస్తుంది. అంతేకాదు, రక్తదాతల పరోపకార గుణాన్ని గౌరవించడమే కాకుండా ప్రపంచ ఐక్యతను పెంపొందిస్తుంది.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- ♦ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాబ్స్: ప్రత్యక్ష అవగాహన
- ♦ ఎఇడిపి కోర్సులు వృత్తి నైపుణ్యాలను ప్రోత్సహిస్తాయి: ప్రొ. బాల భాస్కర్
- ♦ స్ఫూర్తి: మారథాన్ రన్నర్ చినపాక స్వామితో ఇంటర్వ్యూ
- ♦ టీజీటెట్ 2026 పరీక్షలు: ప్రత్యేక అవగాహన క్లాసులు
- ♦ నీట్: టి-సాట్ ఆధ్వర్యంలో డిజిటల్ కంటెంట్ ప్రసారాలు
- ♦ ఆర్ఆర్‌బీ లోకో పైలెట్ పరీక్షలు: టి-సాట్ శిక్షణా పాఠాలు
- ♦ జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ క్లాసులు
- ♦ కరంట్ అఫైర్స్: జూన్ మాసం 2026 ముఖ్యమైన తేదీలు
- ♦ కేంద్ర, రాష్ట్ర సంస్థలు ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్లు
- ♦ ఆరోగ్యమిత్ర: ప్రోస్టేట్ పెరిగిందంటే క్యాన్సరేనా, నిజమేమిటి?
- ♦ మనోమిత్ర: బెట్టింగ్ వ్యసనం ఎన్నో అనర్థాలకు దారితీస్తుంది
- ♦ రైతుమిత్ర: వానాకాలం వరి సాగు రకాలు – యాజమాన్యం
- ♦ టి-సాట్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాల సమాచారం


## అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాబ్స్: ప్రత్యక్ష అవగాహన



తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన సివిల్, ఎలక్ట్రికల్, ఎన్విరాన్మెంట్ విభాగాలలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు అవగాహన కల్పించేందుకు టి-సాట్ ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమాన్ని ప్రసారం చేసింది. కార్యక్రమంలో ఈసీఈ ప్రొఫెసర్ డా. ఎస్. క్రిష్ణ మాట్లాడుతూ ఏఏ విభాగాలలో ఎన్నెన్ని భర్తీ చేస్తున్నారో వివరించారు. సిలబస్ ఆధారంగా జనరల్ స్టడీస్ కార్యక్రమాలను టి-సాట్ రూపొందించి యాప్ లలో నిక్షిప్తం చేయడం జరిగిందని పేర్కొన్నారు.

### TG TET

తెలంగాణాలో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలనుకునే అభ్యర్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం టీజీటెట్ ను నిర్వహిస్తోంది. ఈ నె...

Continued on page 02

### NEET

ఈ నెల 21వ తేదీన నిర్వహిస్తున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ "నీట్" పరీక్ష కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులను దృష్టి....

Continued on page 03

### GENREAL STUDIES

నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలను కల్పించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ నోటిఫికేషన్లు ఇస్తూండటం పరిపాటి. ఆ ది....

Continued on Page 05

### AROGYA MITHRA

పురుషుల్లో సంతానోత్పత్తికి సంబంధించిన ప్రోస్టేట్ గ్రంధి వయసు పెరుగుతున్న కొలదీ సహజంగా పెరుగుతుందని యూరాలజీ డా....

Continued on page 10

### RAITHUMITHRA

తెలంగాణలో వరి పంటను సుమారు 63 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారని దానికి గల యాజమాన్య పద్ధతుల గురించి ఈ వారం .....

Continued on page 11

SUBSCRIBE NOW

ఓయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ వి. భిక్ష్మ కరంట్ అఫైర్స్ పై పట్టు సాధించాలంటే ప్రతీరోజూ వార్తాపత్రికలను చదవాలని చెబుతూ పేపర్-2లో సివిల్ ఇంజనీరింగ్ కు సంబంధించి ఎలాంటి అంశాలు అధ్యయనం చేయాలో వివరించారు. ఓయూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగపు ప్రొఫెసర్ బి. మంగు తెలంగాణ ఉద్యమం, రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులు, ప్రభుత్వ స్కీముల గురించి అధ్యయనం చేయాలన్నారు. ఎలక్ట్రిక్ విభాగంలో ఏఏ అంశాలు పరిశీలించాలి, వాటిని ఎలాగ అభ్యాసం చేయాలో వివరించారు.

## ఎఇడిపి కోర్సులు వృత్తి నైపుణ్యాలను ప్రోత్సహిస్తాయి: ప్రొ. బాల భాస్కర్




నైపుణ్య విద్యను ప్రోత్సహించేలా అప్రెంటిస్‌షిప్ - ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్స్ ను రూపొందించామని కమీషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరక్టర్ ప్రొఫెసర్ పి. బాల భాస్కర్ అన్నారు. "ఎఇడిపి కోర్సులు, నైపుణ్యం, వృత్తి అవకాశాలు" అనే అంశంపై బాల భాస్కర్ మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులకు బ్లూ కాలర్ ఉద్యోగాలు లభించేలా ఎఇడిపి కోర్సులను ప్రవేశపెట్టామన్నారు. పలు విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలతో కలసి వృత్తి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించామని అన్నారు. కామారెడ్డి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ నెల రూ.7,000 స్టైఫండ్ ఇస్తూ జ్ఞానం, అనుభవం, ఉద్యోగాన్ని ఎఇడిపి కోర్సులు కల్పిస్తాయని అన్నారు. బేగంపేట మహిళా కళాశాల, ప్రొఫెసర్ డా. అనీ శరణ్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశ్రమల్లో అధికారిక అప్రెంటిస్‌షిప్ శిక్షణను పొందుతూ ఏకకాలంలో తమ డిగ్రీని అభ్యసించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బిబిఎ విద్యార్థి ఎమ్. రంగస్వామి, బి.ఎస్సీ ఫార్మా విద్యార్థిని సానియా అహ్మద్, బిబిఎ-ఇ-కామర్స్ విద్యార్థిణిలు గాయత్రి, మెహరున్నీసా లు ఎఇడిపి కోర్సులు తమకు ఎలా లాభపడ్డాయో వివరించారు. ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ జి. బంగ్లా భారతి, డా. కె. మల్లికార్జున్ రావ్ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు.

## స్ఫూర్తి: మారథాన్ రన్నర్ చినపాక స్వామితో ఇంటర్వ్యూ

ఒక పని మొదలుపెడితే అది పూర్తయ్యేదాక వదలకూడదని మారథాన్ లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డర్, ఐబీఆర్ అఛీవర్ చినపాక స్వామి అంటారు. టి-సాట్ స్ఫూర్తి కార్యక్రమంలో చినపాక స్వామి మాట్లాడుతూ తనది వ్యవసాయ కుటుంబ నేపథ్యమని, పాఠశాల స్థాయిలో వంద మీటర్ల పరుగు పందెంలో ప్రథముడిగా వచ్చానని అన్నారు. ఆ స్ఫూర్తితోనే 2017 నుండి పరుగు పందేల్లో పాల్గొనడం ప్రారంభించానన్నారు. 2020లో మొదటి మారథాన్ పరుగు పందెంలో పాల్గొన్నా అందులో రాణించలేదని అన్నారు. మారథాన్ లో 21, 25, 30, 35 కిలోమీటర్లు పరుగుంటుందని, అందులో 35 కి.మీ. పరుగును 3 సార్లు పూర్తి చేయగలిగితేనే మారథాన్ చేయగలమని అన్నారు. ఒకసారి 35 కి.మీ రన్ పూర్తిచేసిన తరువాత కాళ్ళతో కాకుండా కేవలం మైండ్ గేమ్ తోనే మారథాన్ ను పూర్తి చేయగలమని, మారథాన్ వలన చాలా లాభాలుంటాయని పేర్కొన్నారు.




## టీజీటెట్ 2026 పరీక్షలు: ప్రత్యేక అవగాహన క్లాసులు



తెలంగాణాలో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలనుకునే అభ్యర్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం టీజీటెట్ ను నిర్వహిస్తోంది. ఈ నెల 16 నుండి 22 వరకు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష పద్ధతిలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ జరుగుతుంది. నోటిఫికేషన్ విడుదలైన నాటినుండే టి-సాట్ సిలబస్ ప్రకారం గైడెన్స్ క్లాసులను ప్రసారం చేయడం ప్రారంభించింది. పేపర్-I, పేపర్-II రెండు పేపర్లుగా నిర్వహిస్తున్న సబ్జెక్టులను అనుసరించి నిపుణుల ఆధ్వర్యంలో రూపొందించిన పాఠ్యాంశాలను నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రతీ రోజూ టి-సాట్ ప్రసారం చేసింది. ఈ వారం ప్రసారాలలో మ్యథ్స్ పేపర్-II లో అర్థమ్యాటిక్స్, పెడగాగీ మెథడ్స్, సైన్స్ పేపర్-II లో విద్యుత్, హీట్, తెలుగు పేపర్-I లో భాషాంశాలు, సంధులు-సమాసాలు, ఇంగ్లీష్ పేపర్-II లో టీచింగ్ మెథడాలజీ పాఠాలను నిపుణులు బోధించారు.


"జ్ఞానం ఉత్తమమైనది. ప్రతీదీ తెలుసుకోవలసిన అవసరం లేదు, ఎందుకంటే అది చాలా ప్రమాదకరమైనది" - గార్త్ నిక్స్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## TG TET

| |
|---|
| TG TET 2026 - PAPER-II \| Maths : Data Handling \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Maths : Pedagogy Nature, Values, Aims \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Maths : Teaching Methods Strategies And Aims \| T-SAT |
| TG TET 2026- PAPER-II \| Social Pedagogy : Approaches And Strategies For Learning \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Maths : Arithmetic \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Maths : Pedagogy CCE, Lesson Plan, TLM \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Maths : Pedagogy (AIMS and Values) \| T-SAT |
| TG TET 2026- PAPER-II \| Social : Bhumi Vaividyam - Suryapatam , Shitoshnastithi \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Maths : Pedagogy - Methods \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Maths : Pedagogy - Continuous and Comprehensive Evaluation (CCE) \| T-SAT |
| TG TET 2026- PAPER-II \| Social : Rajakeeya Vyavastalu - Paripalana - Mogalulu, Asaf Jaheelu \| T-SAT |
| TG TET 2026 - PAPER-I1 \| Maths : Mathematics (Content) \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Maths : Mathematics (Content) \| T-SAT |
| TG TET 2026- PAPER-II \| Social : రాజకీయ వ్యవస్థలు - పరిపాలన - మొదటి సామ్రాజ్యాలు \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Science : Vidyut (Part-2) \| T-SAT |
| TG TET 2026 - PAPER-I \| Telugu : భాషాంశాలు \| T-SAT |
| TG TET 2026- PAPER-II \| Social : Utpatti Viniyogam - Jeevanadharam \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Science : Heat \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| English : Questions \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| English : Methodology Of Teaching & Text \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Science : Pattu Unni \| T-SAT |

### నీట్: టి-సాట్ ఆధ్వర్యంలో డిజిటల్ కంటెంట్ ప్రసారాలు



ఈ నెల 21వ తేదీన నిర్వహిస్తున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ "నీట్" పరీక్ష కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ శిక్షణా తరగతులను ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు గాను జరుగుతున్న పరీక్షల సిలబస్ ఆధారంగా రూపొందించిన శిక్షణా తరగతులు ప్రతీరోజూ నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారం చేస్తూ విద్యార్థుల అభ్యున్నతికి టి-సాట్ తోడ్పడుతున్నది. ఈ వారం 8 నుండి 14వ తేదీ వరకు జరిగిన కార్యక్రమాలలో భాగంగా జువాలజీ పాఠ్యాంశంలో థియరీస్ ఆఫ్ ఆర్గానిక్ మరియు రేడియేషన్ మెకానిజమ్ ఆఫ్ ఎవల్యూషన్స్, మేల్ అండ్ ఫిమేల్ రెప్రొడక్టివ్ సిస్టమ్ వంటివి ప్రసారమయ్యాయి. కెమిస్ట్రీలో బయో మాలెక్యూల్స్, కెమికల్ బాండింగ్ మొదలైన పాఠ్యాంశాలను నిపుణులు బోధించారు.

"జ్ఞానం ఆత్మ యొక్క ఆహారం" — ప్లేటో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# NEET

| |
|---|
| NEET - 2026 \| Zoology : Evolution Orgin Of Life (Part-2) \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Hydro Carbons (Part-6) \| T-SAT |
| NEET - 2026 \| Zoology : Evolution - A Theory Evidences (Part-3) \| T-SAT |
| NEET - 2026 \| Chemistry : Bio-Molecules - Carbohydrates \| T-SAT |
| NEET - 2026 \| Zoology : Evolution - Theories of Organic Evolution (Part-4) \| T-SAT |
| NEET - 2026 \| Chemistry : Bio-Molecules - Proteins, Enzymes (Part-2) \| T-SAT |
| NEET - 2026 \| Zoology : Adaptive Radiation Mechanism of Evolution (Part-5) \| T-SAT |
| NEET - 2026 \| Chemistry : Chemical Bonding (Part-1) \| T-SAT |
| NEET - 2026 \| Zoology : A Brief Account Of Evolution Orgin & Evolution Of Man \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Chemical Bonding (Part-2) \| T-SAT |
| NEET - 2026 \| Zoology : Male - Female Reproductive system \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Chemical Bonding (Part-3) \| T-SAT |
| NEET - 2026 \| Zoology : Gametogenisis \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Chemical Bonding (Part-4) \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు జూన్ 08

- ప్రపంచ సముద్ర దినోత్సవం
- ప్రపంచ మెదడు కణితి దినోత్సవం
- భారతదేశపు సివిల్ రేడియో నెట్‌వర్క్కు ఆలిండియా రేడియో గా నామకరణం చేశారు – 1936
- హబీబ్ తన్వీర్ మరణం (నాటక రచయిత, సామాజిక కార్యకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు) – 2009
- భారతీయ హిందీ సినీ నటి శిల్పా శెట్టి పుట్టినరోజు – 1975
- భారత, ఇంగ్లాండు మధ్య విమాన రాకపోకలు ప్రారంభమైనవి. భారతదేశము నుండి విదేశాలకు విమాన ప్రయాణాలకు ఇదే నాంది – 1948
- ప్రముఖ భారతీయ సినీ దర్శకుడు కె.ఎస్.ఆర్.దాస్ మరణం – 2012
- భారత హిందీ సినిమా నటి డింపుల్ కపాడియా పుట్టినరోజు – 1957
- తెలుగు సినిమా నటుడు గిరిబాబు పుట్టినరోజు - 1943

"నిపుణుడు అంటే తన అధ్యయనాంశంలో చేసిన తప్పులను ఎలా నివారించాలో తెలిసిన వ్యక్తి" - వెర్నర్ హైసెన్‌బర్గ్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...


## ఆర్ఆర్‌బీ లోకో పైలెట్ పరీక్షలు: టి-సాట్ శిక్షణా పాఠాలు



కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖకు చెందిన రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ ను విడుదల చేసింది. సికింద్రాబాద్, ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజన్లలో పరీక్ష రాస్తున్న అభ్యర్థులను ఉద్దేశించి టి-సాట్ మ్యాథమెటిక్స్, మెంటల్ ఎబిలిటీ అండ్ జనరల్ సైన్స్ కు సంబంధించిన సబ్జెక్టులలో సుమారు 300 గంటల కంటెంట్ రోజుకు రెండు గంటల చొప్పున ప్రసారం చేస్తోంది. ఈ వారం మ్యాథమెటిక్స్ లో యావరేజ్, పర్సంటేజ్, ప్రోఫిట్ అండ్ లాస్, ఆల్జీబ్రా పాఠ్యాంశాలపై, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో కోఆర్డినేట్ జ్యామెట్రీ, రేషియో ప్రొపోర్షన్, ప్రాబబిలిటీ, సంవర్గమానాలు పాఠాలను నిపుణులు పరీక్షల కోణంలో విశదీకరించారు.

| RRB - ALP |
|---|
| RRB - ALP - 2026 \| Maths : Average (పార్ట్ - 1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Permutation & Combination \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Average (పార్ట్ - 2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Co-Ordinate Geometry \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Percentages (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Ratio & Proportion (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Percentages (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Ratio & Proportion (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Profit & Loss (లాభాలు - నష్టాలు) (పార్ట్-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Ratio And Proportion (Part-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Profit & Loss (లాభాలు - నష్టాలు) (పార్ట్-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Probability (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Maths : Algebra (పార్ట్-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude: Probability (Part-2) \| T-SAT |

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: గైడెన్స్ క్లాసులు




నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలను కల్పించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ నోటిఫికేషన్లు ఇస్తూండటం పరిపాటి. ఆ దిశగా జరుగుతున్న అనేక రకాలైన ఉద్యోగాల కోసం ఔత్సాహిక నిరుద్యోగులు నోటిఫికేషన్లు విడుదలైన నాటినుంచి చదవటం ప్రారంభిస్తారు. అలాగే పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, వీడియో పాఠాల కోసం లైబ్రరీలను, ఛానల్స్ ను వెతుకుతుంటారు. ఈ నేపథ్యంలో ఒకేచోట అన్నింటికి పరిష్కారం లభించేలా జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన ప్రతీరోజు టి-సాట్ నెట్వర్క్ నిపుణ, విద్య ఛానళ్ళలో అవగాహన తరగతులను ప్రసారం చేస్తున్నది. ఈ వారం వరల్డ్ జాగ్రఫీ, సైన్స్ అండ్ టెక్నాలజీ, జనరల్ ఇంగ్లీష్, ప్రాచీన భారతదేశ చరిత్ర పాఠ్యాంశాలపై నిపుణులు అవగాహన చేసిన ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.

"జ్ఞానం మనలను బానిసలుగా చేస్తుంది. దానిని అనుసరించినవారికి ఒక చోట దాస్యులవాల్సిందే" - జార్జెస్ బాటైల్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| World Geography - Solar System (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science - Science & Technology - Energy Resources (శక్తి వనరులు) (Part-2) \| GS for All CE |
| General English- Introduction&Parts of Speech – Pronouns \| General Studies for All Competitive Exams |
| Indian History (Ancient) - Shodasa Mahajanapadalu \|\| General Studies for All CE \|\| T-SAT |
| World Geography - Solar System (Part-3) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science - Science & Technology - Energy Resources (శక్తి వనరులు) (Part-3) \| GS for All CE |
| World Geography - Geomorphology (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science - Science & Technology - Nuclear Sector (అణురంగం) (Part-1) \| GS for All CE |
| General English - Parts of Speech - Adverbs \| General Studies for All CE \| T-SAT |
| Indian History - New Religion Buddhism (Part-2) \| General Studies For All Competitive Exams \| T-SAT |
| World Geography - Geomorphology (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science - Science & Technology - Nuclear Sector (అణురంగం) (Part-2) \| GS for All CE \| T-SAT |
| General English - Parts of Speech - Adjectives \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Ancient) - New Religions - Jainism (జైన మతము) \| General Studies for All CE \| T-SAT |
| World Geography - Climatology (P-1) (శీతోష్ణస్థితి శాస్త్రము) \| General Studies for All C.E \| T-SAT |
| General Science - Science & Technology - Computers - ICT (Part-1) \| General Studies for All CE |
| General English - Parts of Speech - Prepositions (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Indian History (Ancient) - Foreign Invasions (విదేశీ దండయాత్రలు) \| General Studies for All CE |
| World Geography - Climatology (P-2) (శీతోష్ణస్థితి శాస్త్రము) \| General Studies for All C.E \| T-SAT |
| General Science - Science & Technology - Computers - ICT (Part-2) \| General Studies for All CE |
| General English - Parts of Speech - Prepositions (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| Indian History (Ancient) - Mourya Empire (Part-1) (మౌర్య సామ్రాజ్యం) \| GS for All Competitive Exams |
| Indian History (Ancient) - Mourya Empire (Part-2) (మౌర్య సామ్రాజ్యం) \| General Studies for All CE |
| World Geography – Oceanography (సముద్ర శాస్త్రం) (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| General Science - Science & Technology - Digital India \| General Studies for All Competitive Exams |
| General English - Parts of Speech - Conjunction \| General Studies for All Competitive Exams \| T-SAT |


"మోక్షాన్ని చేరుకునే వైవిధ్యాలు ఎన్నో? కొన్ని క్రియాత్మకం, మరికొన్ని ఆచరణీయం. అందుకు జ్ఞానం అవసరం" - మియామోటో ముసాషి

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# చరిత్రలో ఈ రోజు జూన్ 09

- భారత రాజకీయ నాయకుడు పల్వాయి గోవర్ధన్ రెడ్డి మరణం – 2017
- ప్రపంచ అక్రిడిటేషన్ రోజు
- భారతీయ చిత్రకారుడు ఎమ్.ఎఫ్. హుస్సేన్ గుండెపోటుతో మరణం – 2011
- భారత స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా బ్రిటిష్ జైలులో అనూహ్యమైన రీతిలో మరణం – 1900
- వసంత దేశాయ్ (సంగీతకారుడు) పుట్టినరోజు – 1912
- భారత స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య ఎన్.జి.రంగా మరణం – 1995
- భారత దేశ ప్రముఖ మహిళా పోలీసు అధికారి, సామాజిక కార్యకర్త కిరణ్‌బేడీ పుట్టినరోజు – 1949
- భారత ప్రధానమంత్రిగా లాల్ బహదూర్ శాస్త్రి నియమితుడైనాడు - 1964

## కరంట్ అఫైర్స్: జూన్ 2026 ముఖ్యమైన తేదీలు




అటు చదువుకునే విద్యార్థులకు, ఇటు ప్రభుత్వాలు భర్తీ చేస్తున్న ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న యువతకు ప్రతీ రోజూ జరుగుతున్న ప్రస్తుత వ్యవహారాలు లేదా సమకాలీనాంశాలను తెలుసుకోవడం తప్పనిసరి. వీరిని ఉద్దేశించి చేస్తున్నదే కరంట్ అఫైర్స్ కార్యక్రమం. ఈ నేపథ్యంలో ప్రతీ నెలలో వచ్చే ముఖ్యమైన తేదీలు, వాటి విశేషాలు, తెలంగాణ, జాతీయ, అంతర్జాతీయ అంశాలను సమగ్రంగా తెలియజేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుంది కరంట్ అఫైర్స్ కార్యక్రమం. ఈ వారం జూన్ నెల్ 2026లో ముఖ్యమైన తేదీలను జనరల్ నాలెడ్జ్ గా అందించడం జరిగింది. ఇందులో ప్రపంచ పాల దినోత్సవం, గ్లోబల్ డే ఆఫ్ పేరెంట్స్, తెలంగాణ అవిర్భావ దినోత్సవాల ప్రాముఖ్యతలను వివరించారు. మరి మిగతా తేదీల ప్రాముఖ్యతల గురించి తెలుసుకోడానికి ఇక్కడ లింక్ కల్పించడం జరిగింది.

## CURRENT AFFAIRS

| |
|---|
| Current Affairs : Important Days (June - 2026) \| T-SAT |
| Current Affairs - Telangana Issues (May - 2026) \| T-SAT |
| Current Affairs - National Issues (Part-1) \| May - 2026 \| T-SAT |
| Current Affairs - National Issues (Part-2) \| May - 2026 \| T-SAT |
| Current Affairs - International Issues \| May - 2026 \| T-SAT |

"చనిపోయినవారికి ప్రతిదీ తెలుసు, కాని వారు తిట్టనివ్వరు" - జోవాన్ హారిస్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు జూన్ 10

- జాతీయ చల్లటి తేనీరు రోజు
- భారత స్వాతంత్ర్యసమరయోధుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మరణం – 1928
- బుర్రా రాములు (సామాజిక కార్యకర్త) జయంతి – 1954
- భారత పారిశ్రామికవేత్త రాహుల్ కుమార్ బజాజ్ పుట్టినరోజు – 1938
- తెలుగు సినిమా నటుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు – 1960
- తెలుగు చిత్ర దర్శకుడు ఈవీవీ సత్యనారాయణ జన్మదినం – 1956
- పోర్చుగల్ జాతీయదినోత్సవం
- బాల్ పాయింట్ పెన్ డే

## కేంద్ర, రాష్ట్ర సంస్థలు ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్లు

### ఉద్యోగాలు :

- భాస్కరాచార్య నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్పేస్ అప్లికేషన్స్ అండ్ జియో-ఇన్ఫర్మేటిక్స్ లో టెక్నికల్ మ్యాన్ పవర్ పోస్టులు
- ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ లో ప్రొఫెసర్ పోస్టులు
- ముంబై – సొసైటీ ఫర్ అప్లయిడ్ మైక్రోవేవ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ అండ్ రీసెర్చ్ లో ప్రాజెక్ట్ ఇంజినీర్, సీనియర్ ప్రాజెక్ట్ ఇంజినీర్, ప్రాజెక్ట్ సైంటిఫిక్ అసిస్టెంట్ పోస్టులు
- నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీలో ప్రాజెక్ట్ ఇంజినీర్, టెక్నికల్ అసోసియేట్ తదితర పోస్టులు
- బీబీనగర్ – ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ప్రొఫెసర్ పోస్టులు
- భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ లో జనరల్ మేనేజర్ పోస్టులు
- ఢిల్లీ పొల్యూషన్ కంట్రోల్ కమిటీలో సీనియర్ ఎన్విరాన్ మెంటల్ ఇంజినీర్, సీనియర్ సైంటిస్ట్, అసిస్టెంట్ లా ఆఫీసర్ పోస్టులు .


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# కేంద్ర, రాష్ట్ర సంస్థలు ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్లు

## ఉద్యోగాలు :

- గుజరాత్ – ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తదితర పోస్టులు
- డిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలెక్షన్ బోర్డు లో టీచింగ్ ,నాన్ టీచింగ్ పోస్టులు
- డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ – రిక్రూట్ మెంట్ అండ్ అసెస్ మెంట్ సెంటర్ లో సైంటిస్ట్ సి ,డి పోస్టులు

## ప్రవేశాలు:

- మణిపూర్ – నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీలో యూజీ ,పీజీ ప్రవేశాలు

## చరిత్రలో ఈ రోజు జూన్ 11

- రాజు కామేహామేహా రోజు
- కేంద్ర మాజీ మంత్రి, రాజేష్ పైలట్ తన సొంత నియోజకవర్గమైన దౌసాలో రోడ్డు ప్రమాదంలో మరణించారు – 2000
- భారత న్యాయవాది మరియు రాజకీయవేత్త కె సదానంద హెగ్డే పుట్టినరోజు – 1909
- WHO ఒక స్వైన్ ఫ్లూ మహమ్మారిని ప్రకటించింది - 41 సంవత్సరాలలో మొదటి ప్రపంచ ఫ్లూ మహమ్మారి అంటువ్యాధులు దాదాపు 30,000 కేసుల వరకు పెరిగాయి – 2009
- బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ పుట్టినరోజు – 1948
- భారతదేశ వ్యాపారవేత్త ఘనశ్యాం దాస్ బిర్లా మరణం – 1983
- భారత మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నాయకుడు విద్యా చరణ్ శుక్లా వర్ధంతి – 2013
- స్కాటిష్ రసాయన శాస్త్రవేత్త జోసెఫ్ బ్లాక్ కార్బన్ డయాక్సైడ్ను కనుగొన్నాడు - 1754

“పొదుపు చేయనివాడు బాధపడవలసి ఉంటుంది”- కన్ఫ్యూషియస్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు జూన్ 12

- తెలుగు కవి, రచయిత సి.నారాయణ రెడ్డి మరణం – 2017
- బాల కార్మికులకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం
- రష్యా జాతీయ దినోత్సవం
- పురుషోత్తం లక్ష్మణ దేశ్‌పాండే మరణం - (రచయిత, నటుడు, స్వరకర్త, చిత్ర దర్శకుడు, సంగీత దర్శకుడు) – 2000
- ఫిలిప్పీన్స్ స్వాతంత్ర్య దినం – 1898
- గ్రంథాలయ గాంధీ గా ప్రసిద్ధిచెందిన వెలగా వెంకటప్పయ్య జననం – 1932
- కవి, గేయ రచయిత నందిని సిద్దారెడ్డి పుట్టినరోజు – 1955
- ప్రముఖ పాకిస్థాన్ క్రికెట్ క్రీడాకారుడు జావెద్ మియాందాద్ పుట్టినరోజు – 1957
- దక్షిణ ఆఫ్రికా లో నెల్సన్ మండేలా కు జీవిత ఖైదు విధించబడింది – 1964
- ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు మరణం - 1999

### ఆరోగ్యమిత్ర: ప్రోస్టేట్ పెరిగిందంటే క్యాన్సరేనా, నిజమేమిటి?



పురుషుల్లో సంతానోత్పత్తికి సంబంధించిన ప్రోస్టేట్ గ్రంధి వయసు పెరుగుతున్న కొలదీ సహజంగా పెరుగుతుందని యూరాలజీ డాక్టర్ వివేక్ తరిగోపుల అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో ప్రోస్టేట్ పెరిగిందంటే క్యాన్సరేనా, నిజమేమిటి? అనే అంశంపై మాట్లాడుతూ డా. వివేక్ వైద్య అధ్యయనాల ప్రకారం వయసు రీత్యా మాత్రమే కాదు జీవనశైలిలోని మార్పులు, డయాబిటీస్, ఊబకాయం లేదా అధిక బరువు వలన ప్రోస్టేట్ పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. మూత్ర విసర్జనలో ఇబ్బంది, ప్రోస్టేట్ గ్రంథి నొప్పి, అంగస్తంభన లోపాలు, మూత్రం ఆగి ఆగి రావడం, తరచుగా మూత్ర విసర్జన వంటి లక్షణాలు ప్రోస్టేట్ పెరిగితే కనిపిస్తాయని అన్నారు. ప్రోస్టేట్ పెరిగినంత మాత్రాన క్యాన్సర్ వచ్చే అవకాశం లేదని వివరించారు. మందులతో నయం చేయవచ్చని, ప్రస్తుతం ఉన్న అత్యాధునిక చికిత్స విధానాలతో ప్రోస్టేట్ క్యాన్సర్ ను పూర్తిగా నయం చేయవచ్చని పేర్కొన్నారు.

## చరిత్రలో ఈ రోజు జూన్ 13

- సాలార్‌జంగ్ మ్యూజియం ప్రధాన సేకరణ కర్త మీర్ యూసుఫ్ అలీఖాన్ (మూడవ సాలార్‌జంగ్) జననం – 1889
- నేతాజీ సుభాస్ చంద్రబోస్ జలాంతర్గామిలో జర్మనీ నుండి టోక్యో చేరుకున్నారు – 1943
- భారత క్రికెట్ జట్టు మాజీ క్రీడాకారుడు మణీందర్ సింగ్ పుట్టినరోజు – 1965
- ప్రముఖ కంప్యూటర్ శాస్త్రవేత్త డాక్టర్ రాజ్ రెడ్డి పుట్టినరోజు – 1937
- తెలుగు గాయకుడు, సంగీత దర్శకుడు, రఘుకుంచె పుట్టినరోజు - 1975

"తన గతాన్ని ఖండించిన వ్యక్తి తన భవిష్యత్తును తిరస్కరించే వ్యక్తిగా మిగిలిపోతాడు. జీవితంలో ఎన్నో తప్పులకు చోటిస్తాడు" - తోబ్లా లెర్నర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## మనోమిత్ర: బెట్టింగ్ వ్యసనం ఎన్నో అనర్ధాలకు దారితీస్తుంది



బెట్టింగ్ మొదట సరదాగా మొదలై మెల్లమెల్లగా అది వ్యసనంగా మారుతుందని అడిక్షన్ ప్రొఫెషనల్ డా. కె. దేవికా రాణి అన్నారు. మనోమిత్ర కార్యక్రమంలో "బెట్టింగ్ వ్యసనం: గెలుస్తానన్న ఆశ... ఓడిపోతున్న జీవితం... అనే అంశంపై దేవికా రాణి మాట్లాడుతూ నేటి యువత ఓడిపోయిన చోటే గెలుపొందాలనే చక్రబంధంలో ఉండిపోయి వ్యసనానికి అలవాటుపడుతున్నారని అన్నారు. ఓటమి ఎదురైన ప్రతీసారి తదుపరి ఆటలో గెలవచ్చులే అనే ఆశ కూడా ఊబిలోకి కూరుకుపోడానికి కారణమని పేర్కొన్నారు. అయితే లక్ష్యసాధన ఉన్న యువత సరైన నిర్ణయాలు తీసుకోగలరని అన్నారు. అది వయసు, మానసిక పరిస్థితి, డబ్బు, సోషల్ ఇమేజ్, చదువు మొదలైన విషయాలలో కావచ్చని అన్నారు. అందుకే ప్రతీ విషయంలో ఆచితూచి అడుగులు వేయాలని, మంచి-చెడుల గురించి ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వ్యసనం బారిన పడి, అందులోనుండి బయటపడిన తీరును వివరించారు ఓ యువకుడు.

## చరిత్రలో ఈ రోజు జూన్ 14

- ప్రపంచ రక్త దాతల దినోత్సవం – 2005
- దక్షిణ అమెరికా ఖండపు విప్లవకారుడు మరియు రాజకీయ నాయకుడు చే గెవారా జననం – 1928
- పతాక దినం (యుఎస్ఎ)
- రాజా సాహెబ్ ఠాక్రే పుట్టినరోజు (ఎంఎన్ఎస్ ప్రెసిడెంట్) - 1968
- మనోహర్ మాల్గోంకర్ (భారతీయ నవలా రచయిత) మరణం – 2010
- భారతీయ పారిశ్రామికవేత్త, ఆదిత్య బిర్లా గ్రూప్ అధ్యక్షుడు కుమార్ మంగళం బిర్లా పుట్టినరోజు – 1967
- జర్మనీకి చెందిన మహిళా టెన్నిస్ క్రీడాకారిణి స్టెఫీ గ్రాఫ్ పుట్టినరోజు - 1969

## రైతుమిత్ర: వానాకాలం వరి సాగు రకాలు - యాజమాన్యం




తెలంగాణలో వరి పంటను సుమారు 63 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారని దానికి గల యాజమాన్య పద్ధతుల గురించి ఈ వారం టి - సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డా. బి. లక్ష్మీ ప్రసన్న వివరించారు. వానాకాలం వరి సాగు రకాలు - యాజమాన్యం అనే అంశంపై మాట్లాడుతూ వరిలో అధిక దిగుబడి సాధించాలంటే విత్తన నాణ్యత, వరి రకాల గురించి తెలియజేశారు. అలాగే వరి పంటకు అనువైన నేలలు, నారుకు అనుకూలమైన సమయం ఏంటో రైతులకు తెలిపారు. అదేవిధంగా నారుమడిలో ఎలాంటి ఎరువులను వాడాలో వివరించారు. వరి పంటలో వచ్చే తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలు, విత్తనోత్పత్తి, విత్తన శుద్ధి, జింక్ లోపం, కలుపు యాజమాన్యం పద్ధతులు, జాగ్రత్తలపై వివరించారు. చివరిగా వరి కొయ్యలను తగలబెడితే జరిగే నష్టం గురించి తెలియజేశారు.

"మనం ఎంతగా విభేదించినా, అతని ఆలోచనలను తిరస్కరించడం మన హక్కు కాదు" ఆలివర్ బౌడెన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

## వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

NIPUNA

ప్రత్యక్ష కార్యక్రమాలు

జూన్ 15th Rythumithra

04:00PM – 05:00PM

జూన్ 18th  MANO MITHRA

04:00PM – 05:00PM

జూన్ 19th Aarogya Mithra

04:00PM – 05:00PM



““జ్ఞానం ఉత్తమమైనది. ప్రతీదీ తెలుసుకోవలసిన అవసరం లేదు, ఎందుకంటే అది చాలా ప్రమాదకరమైనది” - గార్త్ నిక్స్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| జూన్ 16th<br><br>Horticulture 04:00PM – 05:00PM<br><br>జూన్ 17th<br><br>Saagu Chattalu 04:00PM – 05:00PM<br><br>జూన్ 20th<br><br>Vyavasayam 04:00PM – 05:00PM<br><br>జూన్ 15 నుంచి జూన్ 21 వరకు<br><br>VYAVASAYAM SPECIAL<br><br>05:00AM – 06:00AM<br><br>జూన్ 15 నుంచి జూన్ 21 వరకు<br><br>NEET 2026<br><br>06:00AM – 07:00AM 07:00AM – 08:00AM<br><br>జూన్ 15 నుంచి జూన్ 21 వరకు<br><br>OSMANIA UNIVERSITY 08:30AM – 10:00AM<br><br>జూన్ 21st<br><br>Spoorthy 11:00AM – 12:00PM | జూన్ 15 నుంచి జూన్ 21 వరకు<br><br>RAILWAY RECRUITMENT BOARD<br><br>06:00 AM to 07:00 AM<br><br>07:00 AM to 08:00 AM<br><br>జూన్ 21st<br><br>AAROGYAMITHRA<br><br>11:00AM - 12:00PM<br><br>జూన్ 21st<br><br>MANOMITHRA<br><br>12:00PM – 01:00PM<br><br>జూన్ 15 నుంచి జూన్ 21 వరకు<br><br>DR. BROAU 01:00PM – 02:00PM<br><br>జూన్ 15 నుంచి జూన్ 21 వరకు<br><br>CURRENT AFFAIRS 02:30PM – 03:00PM<br><br>జూన్ 15 నుంచి జూన్ 21 వరకు<br><br>GS FOR ALL COMPETITIVE EXAMS<br><br>05:00PM - 06:00PM<br><br>08:00PM - 09:00PM |

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| జూన్ 15 నుంచి జూన్ 21 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br><br>జూన్ 15 నుంచి జూన్ 21 వరకు<br>CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM<br><br>జూన్ 15 నుంచి జూన్ 21 వరకు<br>DR. BRAOU<br>02:00PM – 03:00PM జూన్ 15 నుంచి జూన్ 21 వరకు<br><br>RAILWAY RECRUITMENT BOARD<br>09:00 PM to 10:00 PM<br>10:00 PM to 11:00 PM | జూన్ 15 నుంచి జూన్ 21 వరకు<br>NEET 2026<br>06:00PM – 07:00PM<br>07:00PM – 08:00PM<br><br>జూన్ 15 నుంచి జూన్ 21 వరకు<br>OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM<br><br>జూన్ 15th<br>Spoorthy<br>05:00PM – 06:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET